# చావుకు సాక్షి

రచన: కె. వీరభద్రశాస్త్రి బి.ఏ.

శచీంద్రుడు, మృణాలిని, చిన్నకారులో 'హనీమూన్'కి బయల్దేరారు. వెంట నౌకరు 'నీలు' మాత్రం వున్నాడు. వారి పెళ్ళయి సరిగ్గా వారంరోజులే అయింది. వారిది ప్రేమ వివాహం. అసలువాళ్ళ పరిచయం అయిన సంఘటన చిత్రంగా వుంటుంది.

ఒకచోట వేదాంతంమీద వుపన్యాసం యిస్తున్నారు ఒకస్వామిజీ. స్త్రీలు, పురుషులు భక్తితోటి, ఆసక్తితోటి వింటున్నారు అనుకోకుండా శచీంద్రుడు ఆ ప్రాంతాలకు రాకడం తటస్థించి అతనుకూడ వుపన్యాసం వినసాగాడు. శచీంద్రుడు నాస్తికవాది. మెడిసన్ చదువు పూర్తిచేసి, హౌస్‌సర్జన్ చేస్తున్నాడు 'ఈ యంత్రయుగంలో కూడా దేవుడు, దెయ్యాలు ఏమిటి! అంతా బాక్వర్డ్ మెంటాలిటీ' అని అతని అభిప్రాయం. స్వామిజీతో వాదం వేసుకొన్నాడు దేముడు, దెయ్యం అంతా వట్టిదని, ఆ పేర్లు చెప్పి జనాన్ని మోసగిస్తున్నారని అన్నాడు. అసలు దేముడుగాని, దెయ్యంగాని వుంటే చూపించమన్నాడు. ఆస్తికులు, పరమభక్తులూ అయిన శ్రోతలు యితని వితండవాదంగా పరిగణించి హేళనచేసారు. దాంతో కోపంవచ్చి, అసలు యిల్లాంటి సభలకు రావడం తనదే బుద్ధితక్కువ అంటూ మందిరంలోంచి చక్కావచ్చాడు ఆ సభకు మృణాలిని వాళ్ళ పెద్దమ్మతో వచ్చింది, ఆమెకు శచీంద్రుని వాదం నచ్చింది, గబగబా యీవతలకువచ్చి శచీంద్రుని కలుసుకొంది. 'మీవాదన హేతుబద్ధమైంది అయితే యీ మూర్ఖులు అర్థం చేసుకోలేక పోయారు' అంది అతనితో. శచీంద్రుడు పరమానందం చెందాడు. 'ఈ ఆధునాతనయుగంలో, విజ్ఞానం పురోభివృద్ధి అవుతున్న కాలంలో యివన్నీ అన్‌సివిలైజ్డువ్యూస్' అన్నాడు ఆ విధంగా అయినవారి పరిచయం రానురాను సన్నిహితంగా మారి, పరిమాణ దశలుచెందుతూ ప్రస్తుతం వివాహం ఘట్టం పూర్తిఅయి, హనీమూన్‌కు దారితీసింది.

సాయంత్రం నాల్గు గంటలయింది. నలభై మైళ్ళ వేగంతో కారు డ్రైవు చేస్తున్నాడు శచీంద్రుడు. ప్రక్కనే కూర్చున్న మృణాలిని ప్రకృతిదృశ్యాలను చూస్తూ ఆనందిస్తూవుంది నిర్జనప్రదేశం చేరారు. ఒక కొండపక్కగా కారు ఆపాడు ఫ్లాస్కు, కెమేరా తీసికొని మృణాలిని చెంగు చెంగున గెంతుతూ కొండ ఎక్కడం మొదలుపెట్టింది శచీంద్రుడు నీలుని కారుదగ్గర వుండమని వెనకాలే వెళ్ళాడు. రమణీయమైన దృశ్యాలు ఫోటో తీసాక యిద్దరూ ఒక చెట్టుక్రింద చేరి కాఫీ త్రాగుతారు మృణాలిని లేచి నల్దిక్కులు తిరుగుతూ చూస్తోంది సుదూరంలో ఒకసమాధి, ప్రక్కనే ఒకతను కూర్చుని వున్నారు శచీంద్రునికి చూపుతోంది

'రా! మృణా చూద్దాం! పాపం! ఎవరో భగ్నప్రేమికుడిలా వున్నాడు' అంటూ శచీంద్రుడు బయల్దేరుతాడు. వెనకాల మృణాలిని నడుస్తూ వుంది. ఆగంతకుడు సమాధి ప్రక్క పచ్చగడ్డిలో కూర్చుని, మోకాళ్లమీద తల ఆన్చుకొని వుంటారు.

'నమస్కారం' అన్నాడు శచీంద్రుడు.

అతడు తలఎత్తి చూస్తాడు.

'నాపేరు శచీంద్రుడు, యీమె నాభార్య మృణాలిని. మేము షికారుగా యిల్లావచ్చి, ఒంటరిగావున్న మిమ్మల్ని చూశాం. ఈసమాధి ప్రక్కన మీరు దీనంగా కూర్చుని వుండడం చూస్తే మీదొక విషాదగాథ అయివుండాలని తోచింది. ఎవరితోనైనా చెప్పుకొంటే బాధ కొంత తగ్గుతుంది మమ్మల్ని మీ ఆప్తులుగా ఎంచి, మీ చరిత్ర చెప్పండి' అన్నాడు శచీంద్రుడు.

ఆ గంతకుడు ఒక నిట్టూర్పు విడిచాడు.

'కూర్చోండి' అన్నాడు.

శచి, మృణాలిని గడ్డిలో కూర్చున్నారు

'నిజమే! ఈ సమాధిలో వున్న స్త్రీ చరిత్ర చాల విషాదకరమైందే. చిన్నప్పటినుంచీ ఎంతో గారంగా పెరిగింది. తెలివితేటలు గల బంగారుబొమ్మ యీ నళిని. అదిగో చూడండి! ఆ గ్రామంలోని మోతుబరి రైతు కుమార్తె. నళిని పుట్టగానే, మేనత్త తనకు కోడలు పుట్టిందని వూరంతా చెప్పుకొని సంబరపడింది ఆమెదికూడా అదేవూరు. వినయుడు వారికి ఏకైక సంతానం. M. A. ప్యాసయి, వుద్యోగం చేయడం యిష్టంలేక, ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయడానికి నిశ్చయించుకొని యింటిపట్టునే వుండిపోయారు. అతనిపొలంలో కొంతమేర కూరగాయలు పండించాడు. నళినికి యిష్టం అని మల్లె నాటించాడు. రోజూ పొలంనుంచి యింటికి వెళ్తూ దోసెడు మల్లెపూవులు నళిని కోసం కోసుకొని వెళ్లేవాడు. నళినితో అతని వివాహం ఖాయమైనప్పుడు, ముహూర్తం నాల్గురోజులుందనగా గట్టుమీదనుంచి బండితో దొర్లి క్రింద పడిపోయాడు. రెండునెలలు హాస్పటలులో వున్నాడు. గుండెకు బలమైన దెబ్బతగిలింది. అయినా అదృష్టం బాగుండి బ్రతికాడు. ఒక సంవత్సరంపాటు విశ్రాంతి తీసికొని ఆరోగ్యం కోలుకొన్నాక తిరిగి ముహూర్తం పెట్టారు.'

అతను మళ్ళా అన్నాడు సాయంత్రం అయింది. సంజెచీకటి కొద్దిగా అలుముకొంది. శచికి, మృణాళిని కుతూహలం హెచ్చింది.

'వినయునికి నవలలన్నా, కథలన్నా మంచి యిష్టం. రాత్రిళ్ళు ప్రొద్దుపోయేవరకు చదువుతూ వుంటాడు. వివాహం నాల్గురోజు లుందనగా ఆ ముందురోజు అతిభయంకర సన్నివేశములతో వున్న ఒక డిటెక్టివ్ నవల చదువుతూ కూర్చున్నాను. రాత్రి ఒంటిగంటకు ఆ నవల పూర్తిచేసి, పడుకొందాం అను

కొంటువుండగా, పశువుల కొట్టంలో ఏదో చప్పుడు అయింది. టార్చి తీసికొని వెళ్ళి పశువులకొట్టం తలుపు తీశాడు. ఇంతలో ఎవరో గోళ్లతో అతని మెడ రక్కినట్లు అయింది ఆత్నికి వెంటనే ఒళ్ళు జలదరించింది. అసలే అనిటిగుండె అవడంతో, ఏమిటో తెలియని బాధ కల్గింది. ఇంతే కుప్పగా కూలిపోయాడు! ఇంటికి అది గేటుపక్కనవున్న ముళ్లకంచె, గాలికి కదిలి అటసికి ఒరిగిలాయి

మర్నాడు వినయుని శవంచూచి ఆశ్చర్య పోయారు. ఈ వార్తవిని కుప్పగా కూలి పోయింది, నాల్గురోజులు మాటామంచీలేక, చివరికి ప్రాణం వదిలింది.'

అతను లేచి నిల్చున్నాడు. శచీంద్రుడు మృణాళినిగూడా లేచారు. చవితి చంద్రుని వెన్నెల మాసిన తెల్లదుప్పటీ పర్చినట్లుగావుంది'

'రండి! మీకు రోడ్డుమీదుగ వెళ్ళే దగ్గర దారి చూపిస్తాను' అన్నాను ముందునడుస్తూ, అతనిని వెంబడించారు వాళ్లు. కొంచెందూరం వెళ్ళి అతను ఆగిపోయాడు.

'ఇదిగో యీ మలుపు తిరిగి కుడివైపుగా వెళ్తే రోడ్డువస్తుంది' అన్నా॥

శచి, మృణాలిని ముందు నాల్గుఅడుగులు ఆగిపోయారు ఒకరినొకరు చూసుకున్నారు ఇద్దరికీ ఒకే అనుమానం వచ్చింది. శచీంద్రుడు వెనక్కిచూసి రెండోమనిషి తిరుగుతున్న అతని చూసి 'చూడండి సార్! వినయుణ్ణి ఎవరో రక్కినట్లు అతను ఫీలయి, ఆ భయంవల్ల గుండె ఆగిపోయిందని మీకెలా తెల్సు?' అని అడిగాడు.

అతను వెనక్కి తిరగగుండానే మలుపు తిరుగుతూ అస్పష్టంగా 'ఆ హతభాగ్యుణ్ణి నేనేగా!' అంటూ మలుపులోకి మాయమైనాడు.

◆ ◆ ◆

చెమటలు గ్రక్కుకుంటూ, వగర్చుకుంటూ భయంతో పరుగెత్తి వచ్చిన ఆ యువదంపతులను చూసి 'నీలు' ఆశ్చర్యపోయాను.

—

ప్రోత్సాహక నటుడు – కళల కార్యకర్త

# శ్రీ లంక సుందరరామయ్య

ఆంధ్ర నాటక రంగం అగాధమైనది తరచి చూచిన కొద్దీ ప్రాచీన కళా సంపద కాన వస్తుంది. తెలుగు వెలుగులో అన్ని విధముల అభివృద్ధి గాంచిన ప్రోత్సాహక నాటక సమాజములను వ్రేళ్లపై లెక్కించవచ్చు. అందులో ఒకటిగా బందరు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ ఫైన్ ఆర్ట్సు అసోసియేషన్ ఆంధ్రుల ఆదరాభిమానాలను సంతరించుకొంది.

దాని విజయ పతాకను పడిపోకుండా పట్టుకున్న వారిలో శ్రీ లంక సుందరరామయ్య ఒకరు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందనే సామెత వీరివిషయంలో నిజమైనది. గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పోతార్లంక గ్రామంలో శ్రీ రామ సోమయాజులు, శ్రీమతి సరస్వతమ్మ పుణ్యదంపతులకు 1938 జూలై 15 వ తేదీన శ్రీ సుందరరామయ్య జన్మించారు. చిన్నతనం నుంచి నాటకాలు చూడడం సరదాగా పెట్టుకున్నారు. కొల్లూరు హైస్కూలులో చదువుకుంటూ నాటకాలలో వేషాలు వెయ్యడం, నాటకాలను ప్రదర్శించడంలో బాధ్యతలను నిర్వహించడం అలవడినవి. శ్రీ తంగిరాల వీర రాఘవయ్య వారిని ఆదరించి 1955 లో నేషనల్ ఇండియా ఇన్సూరెన్సు కంపెనీలో ఉద్యోగం యిచ్చారు. జీవిత భీమా జాతీయం కాబడిన తరువాత బందరు డివిజనల్ కార్యాలయానికి బదిలీ అయి వచ్చారు. ఆ రోజుల్లోనే స్థాపించబడిన ఫైన్ ఆర్ట్సు అసోసియేషన్లో సభ్యుడుగా చేరి విముక్తుడు, ఇంటిదీపం, పునర్జన్మ, కప్పలు, యమలోకంలో కరప్షన్, వెంకన్న కాపురం, ఆడది, విలువలు, క్రీనీడ, కథ కంచికి, కీర్తిశేషులు, అనంతం, మానవుడు, పెళ్లి చూపులు, పెళ్లి పందాలు మొదలగు అనేక నాటక, నాటికలలో వివిధ పాత్రలను కసవత్తరంగా ప్రదర్శించి రసికుల అభిమానము పొందారు.



నటుడుగా అనేకమంది నేకమంది అనేక పాత్రలు నిర్వహించి రాణించడం పరిపాటి కాని ఫైన్ ఆర్ట్సు అసోసియేషన్ పాలకవర్గ సభ్యుడుగా, ప్రధాన కార్యదర్శిగా అతడు వ్యవహరించి పొందిన ప్రగతి గమనార్హం.

ప్రతి నెల ఏదో ఒక ప్రదర్శన ఇవ్వడంతో సమాజం బాధ్యత తొలగిపోలేదు. వార్షికోత్సవాలు జరిపించి కళాకారులను, కవులను ఆహ్వానించడం, భీమా ఉద్యోగుల మధ్య బందరు డివిజన్ స్థాయిలో పోటీలు నిర్వహించి వారిలోని ఉత్సాహమునకు అన్ని విధముల ప్రోత్సాహం కల్పించడం, వ్యాస, కథానిక, నాటక, నాటికా రచనలను, చిత్రలేఖనం, సంగీతం మొదలగువాటిని ప్రోత్సహించడంలోనూ, సంగీతముపై అభిరుచి గలవారికి క్లాసులు నిర్వహించడంలో అయన తీసుకున్న శ్రమ మరపురానిది.

శ్రీ ఆర్. కె. నరసింహారావు ఈ సమితికి అధ్యక్షులుగా వీరు కార్యదర్శిగా వచ్చిన తరువాత సమితి ఆర్థిక విజయం అపారంగా సాధించిన కారణంగా సిల్కు కర్టనులు, మైకు సెట్టు, సంగీత వాద్య పరికరములు, రూపశిల్ప పరికరములు, స్టేజి లైట్లు, నాటక సాహిత్య

(తరువాయి 24 వ పేజి)